క్లుప్తంగా

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఖమ్మం సహకారనగర్: నాయీ బ్రాహ్మణ కుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గజ్జల వెంకన్న, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, బాలాజీ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నేలకొండపల్లి: అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలేరు డివిజన్ కమిటీ సభ్యులుగా దామళ్ల రామదాసు (అనాసాగారం), శీలం వీరాంజనేయులు(అప్పలనరసింహాపురం) ఎన్నికయ్యారు. అదేవిధంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులుగా పగిడికత్తుల రామదాసు, చిర్రా భిక్షంలను ఎన్నుకున్నట్లు వీరాంజనేయులు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు.

ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ప్రారంభించిన ఆర్‌ఎం

ఖమ్మంమామిళ్లగూడెం: నగరంలోని నూతన బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఆర్టీసీ రీజియన్ మేనేజర్ ప్రభులత బుధవారం ప్రారంభించారు. ఈ ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై బస్సుల సమయపాలన, శుభకార్యాలకు ఇచ్చే అద్దె బస్సుల వివరాలను తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే బస్టాండ్‌లో చంటి పిల్లలకు తల్లులు పాలు పట్టేందుకు ప్రత్యేక గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం, డిపో మేనేజర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు



చంద్రుతండాలో శంకుస్థాపన చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: త్వరలో వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర తిరుమలాయపాలెం మండలంలో సాగనున్న నేపథ్యంలో మండలంలోని మేకలతండా, చంద్రుతండా, పాతర్లపాడు గ్రామాల్లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు బుధవారం పార్టీ నాయకులు శంకుస్థాపనలు చేశా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీలం రమేష్ జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీరావు, మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ నాయకులు బానోత్ సీతారాం, సరస్వతి శ్రీనివాస్, మల్లారపు వంశీ, బుచ్చయ్య, రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రైటర్ పద్మభూషణ్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	అమిగోస్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	36	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	50	తోటకూర	2
దొండ	30		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	76		10
గోరుచిక్కుడు	48	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		20
చామగడ్డ	64	పుదీన	1
క్యారెట్	20		20
క్యాప్సికం	46	-ఖమ్మం వ్యవసాయం	

శిథిలావస్థలో అతిథి గృహం

- కనీస సదుపాయాలు కరువు
- రూపు కోల్పోతున్న భవనం
- గతమెంతో వైభవం..



రూపులేకుండా పోయిన వంటగదులు



నాయకన్‌గూడెంలోని గెస్ట్‌హౌజ్ భవనం

కూసుమంచి: ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు బస చేసిన నాయకన్‌గూడెం గెస్ట్‌హౌజ్ (విశ్రాంతి భవనం) నేడు నిర్వహణ సరిగాలేక రూపు కోల్పోతోంది. జిల్లా సరిహద్దు గ్రామమైన నాయకన్‌గూడెంలో సాగర్‌కాలువ నిర్మాణ సమయంలో నీటిపారుదల శాఖ(ఐబీ) ఆధ్వర్యంలో దీన్ని నిర్మించారు. నాటి నుంచి దీనిని ఐబీ గెస్ట్‌హౌజ్ అని పిలుస్తున్నారు. గతంలో ఈ గెస్ట్‌హౌజ్‌లో అతిథులకు అన్ని సౌకర్యాలు ఉండేవి. ప్రత్యేక వంటశాల, వాహనాల పార్కింగ్ షెడ్, వాచ్‌మెన్ గది ఇలా అన్ని వసతులు ఉండేవి. ఇప్పుడు అవేమీ కనిపించడంలేదు. గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం గెస్ట్‌హౌజ్ రూపు కోల్పోవాల్సి వచ్చింది.

సీఎంలు సేదతీరారు..

నాయకన్‌గూడెం గెస్ట్‌హౌజ్‌కు మంచి గుర్తింపే ఉంది. గతంలో ఇందులో ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, ఎన్‌టీ రామారావు పలుమార్లు గడిపిన సందర్భాలున్నాయని స్థానికులు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో పెద్దపెద్ద గెస్ట్‌హౌజ్‌లు ఉన్నా వారు ఇక్కడే బస చేయటం విశేషం. వారితో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలుశాఖల ఉన్నతాధికారులు అనేక మంది ఇక్కడ బస చేసిన సందర్భాలు ఉన్నాయి.

సమస్యలతో అతిథులు దూరం..

గెస్ట్‌హౌజ్‌లో అనేక సమస్యలు నెలకొన్నాయి. గెస్ట్‌హౌజ్ భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. వర్షాలకు గదులు కురుస్తాయి. ఇక్కడ ఉన్న వంటశాల, వాచ్‌మెన్‌గది శిథిలమై రూపులేకుండా పోయాయి. దీని చుట్టూ ఉన్న ప్రహరీ కూలిపోవటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గెస్ట్‌హౌస్ ప్రాంగణం పిచ్చి మొక్కలతో కళావిహీనంగా మారింది. దీనికి తోడు అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. దీంతో అతిథులకు ఇది ఆతిథ్యం ఇవ్వలేకపోతోంది. ఇకనైనా రూపు కోల్పోతున్న గెస్ట్‌హౌజ్‌ను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరు కాలేదు..



మా గ్రామంలోని గెస్ట్‌హౌజ్‌కు ఎంతో పేరుంది. ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా అందులో గడిపారు. గెస్ట్‌హౌజ్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరాం. నేటి వరకు నిధులు రాలేదు. గెస్ట్‌హౌజ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలి.

– కాసాని సైదులు, సర్పంచ్

రూ.28 లక్షలతో ప్రతిపాదనలు..



నాయకన్‌గూడెం అతిథి గృహానికి మరమ్మతులు చేసి పూర్వవైభవం తెచ్చేందుకు రూ.28 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఆ నిధులు విడుదలైతే అన్ని సదుపాయాలు కల్పించి ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

– బి.రమేశ్‌రెడ్డి, జలవనరుల శాఖ డీఈఈ

ఆలయాల ఆస్తుల రక్షణకు సహకరించండి



పాఠశాల ప్రహరీ నిర్మాణానికి మంత్రి పువ్వాడ చేతుల మీదుగా చెక్కు అందజేస్తున్న దాతలు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దేవాదాయ శాఖ జేఏసీ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: దేవాలయాల ఆస్తుల రక్షణకు కమిటీ రూపొందించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని దేవాదాయ, ధర్మాదాయ ఉద్యోగుల, అర్చకుల జేఏసీ బాధ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు ఖమ్మంలో బుధవారం మంత్రికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఆలయాల ఆస్తులను కాపాడమే కాక, దేవాదాయ శాఖలో ఉద్యోగుల భర్తీకి సహకరించాలని, విధినిర్వహణలో ఉద్యోగులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. జేఏసీ ప్రతినిధులు తోటకూర వెంకటేశ్వర్లు, దాములూరి వీరభద్రరావు, ఆనంద్, హరిచంద్రశేఖర్, చుండూరు రామకోటేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం కొత్త బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన కంటివెలుగు వైద్యశిబిరాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. దృష్టి లోపాన్ని నివారించేందుకు చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. డీఎంహెచ్‌ఓ మాలతి, ఆర్‌ఎం ప్రభులత, డీఎం శ్రీనివాస్, డాక్టర్ గిరిసింహారావు, సీఐ రామయ్య పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ డ్రైవర్ల హౌజ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సొసైటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.సలీంతో పాటు కె.కోటేశ్వరరావు, ఎం.డీ.హకీం, డి.వేణుగోపాల్, టి.పంతులు, కె.వెంకటేశ్వర్లు, ఎం.బాబురావు, జి.రాములు, బి.రామారావు, ఎల్.గంగన్న, పి.నర్సింహారావు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణానికి చేయూత..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ గోపాలపురం ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి వాంకుడోత్ సురేష్, దేవభక్తుని కిషోర్ ముందుకొచ్చారు. ఈమేరకు రూ.75వేల చెక్కును మంత్రి పువ్వాడ అజయ్ చేతుల మీదుగా అందజేయగా ఆయన పనులకు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ కూరాకుల వలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టులకు ఇచ్చిన మాట మాటను నిలబెట్టుకుంటానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ల జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యాన మంత్రిని కలిసి ఇళ్ల స్థలాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఎం కేసీఆర్ హామీని పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. యూనియన్ బాధ్యులు వెన్నబోయిన సాంబశివరావు, చక్రవర్తి, గుద్దేటి రమేష్‌బాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా ‘డబుల్’ ఇళ్ల ఎంపిక



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాద్

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపిక కోసం బుధవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా జరిగింది. గత ఏడాది క్రితం గ్రామంలో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా, అందులో కొందరు లబ్ధిదారులు ఇంట్లో ఉండటం లేదని గ్రామానికి చెందిన పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ హౌజింగ్ అధికారులను విచారణకు ఆదేశించగా.. వారు విచారణ చేపట్టి ఇంట్లో ఉండటం లేదని నివేదిక ఇచ్చారు. దీంతో కలెక్టర్ సదరు ఇంటిని ఖాళీ చేయించాలని స్థానిక తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేయటంతో పాటు, అర్హులైన వారికి ఇంటిని ఇచ్చేందుకు గ్రామసభను నిర్వహించి ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈమేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ దారా ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించగా.. అధిక సంఖ్యలో లబ్ధిదారులు హాజరయ్యారు. కాగా, సదరు లబ్ధిదారురాలు యాకోబీ తాను ఇంట్లోనే ఉంటున్నానని, నా ఇంటిని ఎలా ఖాళీ చేయిస్తారని తన మద్దతుదారులతో వాదనకు దిగింది. ఈ నేపథ్యంలో ఎలా ఎంపిక చేయాలో అర్థం కాక అధికారులు అర్థాంతరంగా సభను నిలిపివేశారు. మరో మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధికారులు వెనుదిరిగారు. ఈ సభలో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధవి, సర్పంచ్ దండా పుల్లయ్య, కార్యదర్శి చిరంజీవి, ఎంపీటీసీ చంద్రమ్మ, గ్రామ పెద్దలు షేక్ సొందు, ఎర్రబోయిన నర్సయ్య, వెంకన్న, వడ్లమూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

కరుణగిరి ఉత్సవాల బ్రోచర్లు ఆవిష్కరణ



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న బిషప్, డైరెక్టర్లు

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో గల కరుణగిరి చర్చిలో ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవాల బ్రోచర్‌ను బుధవారం ఆర్‌సీఎం బిషప్ ఉడుముల బాల, కరుణగిరి చర్చి డైరెక్టర్ ఫాదర్ మాత్యు వరప్రసాదరాజులు ఆవిష్కరించారు. 27న పండుగ పతాకావిష్కరణతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 28న బుర్రకథ, మార్చి1న కరుణామయుని రథంతో ప్రదక్షిణ, నాటక ప్రదర్శన, 2న కోలాటం, చెక్క భజన, డప్పువాయిద్య పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

శేషగిరి పోరాటం అజరామరం

ఖమ్మంమయూరిసెంటర్: భూస్వామ్య కుటుంబంలో జన్మించి పేదల అభ్యున్నతి కోసం పరితపించి సాయుధ పోరాట యోధుడిగా పని చేసి ప్రాణాలర్పించిన దేవూరి శేషగిరిరావు పోరాటం అజరామరం అని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. శేషగిరి వర్ధంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషగిరి సాగించిన పోరాటాలను పోటు ప్రసాద్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, మల్లేశ్, సాంబశివరెడ్డి, మోహన్‌రావు, జాకీర్ పాల్గొన్నారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



కూసుమంచి: ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న డీఈఓ

కూసుమంచి: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ సూచించారు. బుధవారం కూసుమంచి, మల్లేపల్లి ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. తరగతులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. పది విద్యార్థులకు సాయంత్రం తరగతులకు అల్పాహారం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రవికుమార్, హెచ్‌ఎంలు విక్రమ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత..

ఖమ్మం సహకారనగర్/ రఘునాథపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం సాయంత్రం నుంచి అల్పాహారాన్ని అందిస్తున్నారు. కాగా, ఆయా పాఠశాలల్లోని ఎస్‌ఎంసీ చైర్మన్లు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అక్కడి పరిస్థితులకు అల్పాహారాన్ని అందించారు. నగరంలోని రిక్కాబజార్ పాఠశాలల్లో అల్పాహారాన్ని కార్యక్రమాన్ని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి ప్రారంభించారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలంలోని వీవీపాలెం పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ఎంఈఓ ఎం.శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కనపర్తి వెంకటేశ్వర్లు, డి. శ్రీదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో ‘ప్రైవేట్’ సత్తా..

ఖమ్మం సహకారనగర్: అంతర్జాతీయస్థాయిలో నిర్వహించిన వివిధస్థాయి కరాటే పోటీల్లో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు.ఈమేరకు ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయా పాఠశాలలో బుధవారం యాజమాన్యం అభినందించారు. నగరంలోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు వి.మాన్యుసాత్విక్(ప్రథమ), కె.విశ్వక్‌తేజ్(ద్వితీయ) స్థానాలు సాధించగా.. వీరిని పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి.అరుణ్, టి.పద్మలు తెలిపారు. అలాగే శ్రీనివాసనగర్‌లోని కాకతీయ పాఠశాల విద్యార్థి నల్లగొండ సందీప్ ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల చైర్మన్ సీతారాం రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, ప్రిన్సిపాల్ ఎస్‌కె.ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని నిమ్మల జ్ఞానశ్రీ కటా, కుమిటే విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలోత్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

బలవంతపు జప్తు దుర్మార్గం

నేలకొండపల్లి: నిరుపేదల ఇళ్లను జప్తులు చేయటం వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ నాయకులకు రూ.కోట్లు ఇచ్చిన బ్యాంక్‌లు వారి నుంచి ఒక్క రూపాయి వసూలు చేయకుండా.. నిరుపేదలపై ప్రతాపం చూపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఎల్‌జీ రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బలవంతంగా జప్తులు చేయటం దుర్మార్గమని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ శ్రేణులు

ఖమ్మంవ్యవసాయం: వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. అంతేకాక విద్యుత్ చార్జీల ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ శ్రేణులు ఖమ్మం నగరంలోని విద్యుత్ ఆపరేషన్స్ సర్కిల్ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌తో పాటు గ్యాస్ ధరలను పెంచిందని, నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై మోపడం సరైందికాదన్నారు. కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్‌కె. జానీమియా, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, సీహెచ్. సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడి రంజిత్‌కుమార్, మల్లేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుబ్లేడులో హాత్ సే హాత్ జోడో యాత్ర

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు గ్రామంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మందడి ఇజ్రాయిల్, రాజశేఖర్, మోహన్ పాల్గొన్నారు.

‘మనుస్మృతి అమలు చేయడమే బీజేపీ లక్ష్యం’



తిరుమలాయపాలెం: మాట్లాడుతున్న రమేశ్

ఖమ్మంరూరల్: మయస్మృతిని అమలు చేయడమే ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ లక్ష్యమని.. అందుకు వ్యతిరేకంగా పోరాడాలని కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మనువాదులకు బుద్ధి చెప్పేందుకు లాల్, నీల్ జెండాలు, అభ్యుదయవాదులు ఏకం కావాలని కోరారు. అనంతరం మనుస్మృతి గ్రంథాల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు వెంకట్, నారాయణ, పి.కృష్ణ, గణేశ్, వెలుతురు పుల్లారావు, ఏపూరి వరకుమార్, వెంకటరత్నం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి..

తిరుమలాయపాలెం: బీజేపీ మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేశ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ కుల, మతాల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీను, పద్మనాభుల సుధాకర్, తుల్లూరి నాగేశ్వరరావు, బింగి రమేశ్, వెంకట్రావు, వీరన్న, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం..

ఖమ్మంమామిళ్లగూడెం: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నగరంలోని జెడ్పీ సెంటర్‌లో మనుస్మృతి ప్రతులను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో గోగినపల్లి వెంటేశ్వర్లు, భాస్కర్, లింగాల రవికుమార్, మనోహర్, నామాల ఆజాద్, వెంకటేశ్, రాము, ఝాన్సీ, శ్రీను, సుగుణారావు, నాగరాజు, సతీశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిరుమలాయపాలెం/రఘునాథపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో సుబ్లేడు పీహెచ్‌సీ ఆధ్వర్యాన నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మంగీలాల్ ప్రారంభించారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాం, వైద్యాధికారి వసుంధర, సర్పంచ్‌లు చెరుకూరి ప్రదీప్, బొబ్బిలి భరత్‌చంద్ర, ఎంపీటీసీ పాప్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణికి చెందిన 30 మంది పేదలకు అమృత సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసరాలు అందజేశారు. గత రెండేళ్ల నుంచి మండలంలోని పలు గ్రామాల్లో నిత్యావసరాలు అందజేస్తున్నట్లు సంస్థ చైర్మన్ వెల్లంపల్లి రాధిక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి బుచ్చయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనతో.. పారిశుద్ధ్య చర్యలు

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండాలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని గ్రామస్తులు చెత్త బుట్టలతో పంచాయతీ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేసిన తర్వాత బుధవారం గ్రామ పాలకులు స్పందించారు. డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికుల చేత తొలగించి ట్రాక్టర్ ద్వారా తరలించే చర్యలు చేపట్టారు.

మొక్కజొన్న పంట పరిశీలన

కూసుమంచి: మండలంలోని గట్టుసింగారం గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటను బుధవారం కూసుమంచి ఏడీఏ విజయచంద్ర పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి ఉండటాన్ని రైతులు ఏడీఏ దృష్టికి తీసుకరాగా ఆయన పంటను పరిశీలించి తగు సూచనలు, సస్య రక్షణ చర్యలను అందించారు. దీని నివారణకు ఎకరాకు నాలుగు లింగాకర్షణ బుట్టలు అమర్చడంతో పాటు 0.3 మీమీ స్పైనోసాడ్ లేదా మెక్సిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం నీటిలో కలిపి 24 గంటలు పులియబెట్టిన తర్వాత 100 తయోడికార్బ్ మందును కలిపి చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాసంఘాలు, బీజేపీ, ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఊరేగింపు చేశారు. గిరిజనులు తలపాగాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం బంజారాలకు సేవాలాల్ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి వేడుకలో పాల్గొన్న గిరిజనులు



ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు